

# ఘనంగా ఆషాఢ మాసం బోనాల వేడుకలు

3 లో..

- అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసిన మహిళలు
- గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం




జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

సోమవారం 20-7-2026 www.prajajyothinews.com పేజీలు : 8


నల్గొండ, జూలై 19

ఈ యేడాది నూతన విద్యా సంవత్సరంలో పాఠశాలల విద్యార్థుల మాదిరిగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామని ప్రారంభంలో ప్రభుత్వం ప్రకటించింది. ఉదయాన్నే కళాశాలలకు హాజరయ్యే విద్యార్థులు మధ్యాహ్నం ఖాళీ కడుపులతో పాఠాలపై శ్రద్ధ చూపరని భావించిన ప్రభుత్వం ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అమలు చేయాలని నిర్ణయించింది. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కానీ విద్యా సంవత్సరం ప్రారంభమై నెలన్నర కావస్తున్నా జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయకపోవడంతో విద్యార్థులు అర్ధాకలితో తరగతులకు హాజరవుతూ ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు. జిల్లాలో మొత్తం 16 ప్రభుత్వ జూనియర్ కళాశాలలున్నాయి. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈ యేడాది ప్రవేశాలు పెరుగుతున్నాయి. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఇప్పటికే 2,692 మంది విద్యార్థులు ఫస్టియర్ ప్రవేశాలు పొందారు. గత విద్యా సంవత్సరం (2025-26)లో 2,850 మంది విద్యార్థులున్నారు. ఈసారి 20 శాతం అదనంగా ప్రవేశాలు కల్పించే లక్ష్యంతో అధికారులు ముందుకు వెళ్తున్నారు. ఇంటర్ కళాశాలల్లో ప్రవేశాల్లో రాష్ట్రంలో హైదరాబాద్ జిల్లా ప్రథమ స్థానంలో, జగిత్యాల జిల్లా 9వ స్థానంలో ఉందని విద్యాశాఖ వర్గాలు అంటున్నాయి.



# మధ్యాహ్న భోజనం అమలయ్యేదెన్నడో?

## రక్తదానం చేయండి... ప్రాణదాతలు కండి

- తల సేమియా బాధిత చిన్నారుల సహాయార్థం రక్తదాన శిబిరం
- రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

**హాలియా,జూలై19(ప్రజా జ్యోతి):** తల సేమియా బాధితులకు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం హాలియా పట్టణంలో భగత్ సింగ్ జయంతి సందర్భంగా గరుడ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు రక్తం అవసరం ఉంది ఎంతోమంది ఇబ్బందులకు గురవుతున్నారని తల సేమియా గర్భిణీలు ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తం కోసం పాట్లు పడుతున్నారన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చు అని తెలిపారు. ప్రతి రక్తపు బొట్టు విలువైందని



ఏదైనా పునరుత్పత్తి చేసుకోవచ్చు కానీ రక్తాన్ని మాత్రం ఎవరో ఒకరు దానం చేయడం వల్లే పొందవచ్చు అన్నారు. రక్తదానంపై అపోహలు వీడాలన్నారు. 4లో...




2 లో..

## క్రమశిక్షణతో కూడిన విద్యే విజయానికి పునాది

- విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య

**భూదాన్ పోచంపల్లి, జూలై 19 (ప్రజాజ్యోతి):** మండలం దేశ్‌ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆదివారం బీటెక్ తొలి సంవత్సరం తరగతులు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ..

# కార్యకర్తలే..కార్యకర్త కు భరోస

**-సాయన్న కుటుంబానికి అండగా నిలిచిన నార్కట్ పల్లి మండల బీజేపీ శ్రేణులు!**



నార్కట్‌పల్లి, జూలై 19( ప్రజా జ్యోతి): పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన సీనియర్ నాయకులు, నకిరేకల్ ముద్దుబిడ్డ గుడుగుంట్ల సాయన్న అకాల మరణం తర్వాత, ఆయన కుటుంబానికి అండగా నిలిచేందుకు "కార్యకర్తే –కార్యకర్తకు భరోసా" నినాదం తో నార్కట్‌పల్లి మండల బీజేపీ శ్రేణులు ముందుకొచ్చారు. గత30 ఏళ్లుగా బీజేపీ జెండానే ఊపిరిగా భావించి, ఎన్నో ప్రలోభాలు, ఒడిదుడుకులను ఎదుర్కొన్నా వెనకడుగు వేయని 'కర్మయోగి'గా సాయన్నకు పేరుంది. పార్టీ పట్ల ఆయన ప్రదర్శించిన అచంచలమైన విశ్వాసం, నిబద్ధత కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమని నాయకులు కొనియాడారు. ఆయన మరణం పార్టీకి తీరని లోటు,సాయన్న అకాల మరణం తర్వాత ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందన్న విషయాన్ని తెలుసు కున్న నార్కట్‌పల్లి మండల బీజేపీ కార్యకర్తలు చలించిపోయారు. జిల్లా స్థాయిలో ఎమ్మెల్యేలు, ఎంపీలు లేకపోయినా, కార్యకర్తల మధ్య ఉన్న ఐక్యతను చాటిచెబుతూ.. మండలంలోని 25 మంది కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. తలా కొంత జమ చేసి మొత్తం ?22,000/- ఆర్థిక సాయాన్ని సాయన్న కుటుంబానికి అందజేశారు. సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ, "ఈ ఆర్థిక సహాయం కేవలం డబ్బు మాత్రమే కాదు.. సాయన్న కుటుంబానికి పార్టీ మొత్తం అండగా ఉందనే భరోసా ! కష్టాల్లో ఉన్న కార్యకర్తను ఆదుకోవడమే బీజేపీ సిద్ధాంతం. భవిష్యత్తులో కూడా ఏ కార్యకర్తకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా, ఇలాగే ఐక్యంగా ఉంటూ అండగా ఉంటామని తెలిపారు.

# సారా విక్రస్తున్న వ్యక్తి పై కేసు నమోదు,వాహనం సీజ్

పాలక వీడు, జూలై 19(ప్రజా జ్యోతి ):



హుజూర్నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో పాలకీడు మండలం అలింగాపురం గ్రామానికి చెందిన మట్టపల్లి సైదులు అను వ్యక్తి తన హీరో పాషన్ ప్రో వాహనం పై సారా ను తరలిస్తుండగా ఎక్సైజ్ అధికారి దివ్య ఆధ్వర్యం లో వాహనం ను సీజ్ చేసి 8 లీటర్ల సారా ను స్వాధీనం చేసుకుని ఆ వ్యక్తి పై కేసు నమోదు చేయడమైనదని.ఇట్టి దాడులలో కానిస్టేబుల్స్ సిద్ధి నాగరాజు, సుధాకర్, చిన్ని లు డ్రైవర్ ఉపేందర్ పాల్గొన్నారు.

# రామానుజమ్మ మృతి బాధాకరం

**సర్పంచ్ దున్నా శ్రీనివాస్**



నడిగూడెం ,జూలై 19,ప్రజా జ్యోతి: నడిగూడెం గ్రామానికి చెందిన ఎద్దు రామానుజమ్మ మృతి బాధాకరమని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మృతురాలు నివాసం వద్ద ఆమె పార్థీవ దేహం పై పూల మాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో ఉప సర్పంచ్ ఏలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్నా లింగయ్య, దున్నా మనీషా ప్రదీప్,పోలేబోయిన విజయ నాగరాజు, మామిడి రామకృష్ణ, కాసాని శైలజ సతీష్, గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాధవి గోపీనాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస, పందిరి వెంకటరెడ్డి, కాసాని వెంకన్న, గుండు శ్రీను, కాసాని శివకృష్ణ, గుండు గోపాలకృష్ణ, నక్కా పుల్లయ్య తదితరులు ఉన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యే విజయానికి పునాది

**- విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య**









భూదాన్ పోచంపల్లి, జూలై 19 (ప్రజాజ్యోతి): మండలం దేశ్‌ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆదివారం బీటెక్ తొలి సంవత్సరం తరగతులు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే చదువుతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, నిరంతర అభ్యాసం తప్పనిసరి అని అన్నారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విజ్ఞాన్స్ అమలు చేస్తున్న పంచసూత్రాలే విజయానికి కారణమని ఆయన తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, టీమ్ స్పిరిట్ పెంపొందించుకోవాలని సూచించారు. తమ యూనివర్సిటీలో చదివిన 85 శాతం మంది విద్యార్థులు మల్టీనేషనల్ సంస్థల్లో ఉద్యోగాలు సాధించారని వెల్లడించారు.ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కేవీ కృష్ణ కిశోర్ మాట్లాడుతూ, విద్యార్థులు తమ అభ్యసన ఫలితాలను ఎప్పటికప్పుడు స్వయంగా అంచనా వేసుకుంటూ స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. అడ్వైజర్, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ పూనం మాలకొండయ్య మాట్లాడుతూ, జీవితంలో ఎక్కడ ప్రారంభించామన్నది కాదు, ఎంత ఉన్నత స్థాయికి చేరుకున్నామన్నదే ముఖ్యమని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు మాట్లాడుతూ, పట్టుదలే విజయానికి అసలైన పెట్టుబడని, చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వరరావు, డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేషనల్ అవార్డు అందుకున్న సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్




భువనగిరి,జూలై 19: (ప్రజాజ్యోతి)హైదరాబాద్ రవీంద్ర భారతి కళావేదిక లో శారదా ఎడ్యుకేషనల్,సొసైటీ సంస్థ వారు మన గౌరవ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ వారి ఆర్‌ఎస్కె ఫౌండేషన్ ద్వారా చేస్తున్న టువంటి సామాజిక సేవా కార్య క్రమాలను గుర్తించి 'లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ 'అవార్డును ముఖ్య అతిథి గా విచ్చేసిన ప్రముఖ సినీ నటులు పృథ్వీ రాజ్ చేతుల మీదుగా బహుకరించడం జరిగింది.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతు మీ లాంటి సామాజిక సేవా కార్య క్రమాలు,పలు అభివృద్ధి కార్యక్రమాలు ఎంతో మందికి స్ఫూర్తి దాయకమని కొనియా డారు.ఈ సందర్భంగా సర్పంచ్ సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటి అవార్డులు మాకు భవిష్యత్తు లో మరిన్ని కార్యక్రమాలు చేయడానికి తోడ్పాటు అందిస్తాయని,ఎల్లవేళలా మాకు వెన్నంటి ఉండి నడిపిస్తున్న గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డా,పట్నం కమలా మనోహర్ మరియు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎస్ ఎన్ మూర్తి ఎన్నిక



నడిగూడెం, జూలై 19, ప్రజా జ్యోతి: నడిగూడెం మండలం కేంద్రంలో కొల్లుకోటయ్య ఫంక్షన్ హాల్లో ప్రెస్ క్లబ్ సమావేశం రాంబాబు అధ్యక్షతన జరిగింది. అనంతరము నూతన కమిటీ అధ్యక్షులుగా ఎస్ ఎన్ మూర్తి, ఉపాధ్యక్షులుగా బుచ్చయ్య లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా కే ఉపేందర్, కోశాధికారిగా షేక్ మహమ్మద్ రఫీ, సహాయ కార్యదర్శిగా ఏనుగుల వంశీ, రమేష్ , తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు .ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, జర్నలిస్టుల సంఘం రాష్ట్ర నాయకులు అఫ్జల్ ,వీరాంజనేయులు , జర్నలిస్టులు శ్రీహరి, గోపి,శ్రీనివాస్ , రఫీ, జహీర్, షాకీర్, వెంకటాచారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మూర్తి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరము పనిచేస్తామని అన్నారు. మూడు దశాబ్దాలుగా పత్రిక రంగంలో పనిచేస్తూ ఎన్నో ప్రజా సమస్యల పై వార్తలు రాసి సమస్యల పరిష్కారానికి కృషి చేశానన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానన్నారు. మండల పాత్రికేయులంతా తన ఏకగ్రీవ ఎన్నికకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలుపుకొని పోతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## సోషల్ మీడియాలో పోస్టుల విషయంలో అప్రమత్తంగా ఉండండి

**- అర్వపల్లి ఎస్సై మధు**



జాజిరెడ్డి గూడెం జులై 19 (ప్రజా జ్యోతి):సోషల్ మీడియాలో బాధ్యత లేకుండా అభ్యంతరకర పోస్టులు, అసభ్యకర వ్యాఖ్యలు, తప్పుడు ప్రచారాలు, మత విద్వేషాలను రెచ్చగొట్టే సందేశాలను పోస్ట్ చేయడం లేదా ఫార్వర్డ్ చేయడం చట్టరీత్యా నేరమని అర్వపల్లి ఎస్సై మధు హెచ్చరించారు. ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ తదితర సోషల్ మీడియా వేదికల్లో పోస్టులు చేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని సూచించారు. పోస్టులను షేర్ చేసినా, ఫార్వర్డ్ చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ప్రజలు సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయకుండా సమాజంలో శాంతి, భద్రతలకు సహకరించాలని ఎస్సై పిలుపునిచ్చారు. చట్ట విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బద్రు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు కీసర సంతోష్ రెడ్డి



మోతె, జులై 19 (ప్రజా జ్యోతి): మోతె మండలంలోని బిక్య తండాకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు బానోత్ బద్రు నాయక్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. విషయం తెలుసుకున్న మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి బద్రు పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బద్రు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొంటూ, పార్టీ బలోపేతానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హలావత్ స్వామి, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గోల్ తండా త్రాగునీటి సమస్యకు చెక్

**రూ.3 లక్షల నిధులు మంజూరు**



మోతె, జులై 19 (ప్రజా జ్యోతి): మోతె మండలంలోని గోల్ తండాలో నెలకొన్న త్రాగునీటి సమస్య పరిష్కారానికి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి స్పందించి బోర్ తవ్వకాల కోసం రూ.3 లక్షల నిధులను మంజూరు చేశారు. ఈ మేరకు విడుదలైన శాంక్షన్ లేఖను మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి గ్రామ ప్రజలకు అందజేశారు. గ్రామంలో త్రాగునీటి కొరతను శాశ్వతంగా అధిగమించే దిశగా ఈ చర్య తీసుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, తమ సమస్యను గుర్తించి వెంటనే నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డికి, నిధుల మంజూరుకు కృషి చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగు నాయక్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాని విజయవంతం చేయాలి

**- నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు జంజనం కోటేశ్వరరావు**

**-ఈనెల 20న కలెక్టరేట్ వద్ద ధర్నా**



గరిడేపల్లి,జులై 19,(ప్రజా జ్యోతి): ఈనెల 20వ తేదీన సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ వద్ద భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాని విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు జంజనం కోటేశ్వరరావు కోరారు. మండల కేంద్రమైన గరిడేపల్లి లో ఆదివారం ఆయన ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామని, భవన నిర్మాణ కార్మికుల సమస్యలన్నీ పరిష్కరించే వరకు పాలకులపై అలుపెరుగని పోరాటం చేస్తామని తెలిపారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలని, పనుల కోసం కార్మికులు ఉండే అడ్డాల వద్ద మౌలిక వసతులు కల్పించాలని కోరారు. సంక్షేమ పథకాలు కార్మికులకు పూర్తిస్థాయిలో అమలు చేయాలని, కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలని ఆయన కోరారు. మండలంలోని కల్మలచెరువు, గారకుంట తండా, కొండాయిగూడెం, గానుగబండ, పరెడ్డిగూడెం, అప్పన్నపేట గ్రామాలలో కరపత్రాలను పంపిణీ చేసి ధర్నాను జయప్రద చేయాలని కార్మికులను కోరినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు వెంకన్న, నాగరాజు, భాస్కర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వెంపటి గ్రామంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా ఆషాఢ మాసం బోనాల వేడుకలు

**అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసిన మహిళలు- గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం**








తుంగతుర్తి, జులై 19,(ప్రజా జ్యోతి): తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అయిన ఆషాఢ మాస బోనాల పండుగను మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో అలంకరించుకున్న బోనాలను తలపై మోసుకుంటూ డప్పు చప్పుళ్ళు, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.బట్టుగూడ ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించి గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని భక్తులు ప్రార్థించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోగా, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, భక్తుల జయజయధ్వానాలతో బోనాల వేడుకలు వైభవంగా సాగాయి. గ్రామ సర్పంచ్ తప్పట్ల ఎల్లయ్య, ఉప సర్పంచ్ దాసరి మంజుల రామచంద్రు, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు,గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## విక్రమ్-1లో చింతలపాలెం యువ ఇంజినీర్ ముద్ర




చింతలపాలెం, జులై 19 (ప్రజా జ్యోతి) : సూర్యాపేట జిల్లా లో మారుమూల చింతలపాలెం మండల కేంద్రానికి చెందిన యువ ఇంజినీర్ గంధం లక్ష్మీనాథ్ భారత అంతరిక్ష రంగంలో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. దేశీయ ప్రైవేట్ అంతరిక్ష సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న విక్రమ్-1 రాకెట్ ప్రాజెక్టులో కీలక బాధ్యతలు నిర్వహిస్తూ చింతలపాలెం మండలం ప్రతిష్ఠను జాతీయ స్థాయిలో చాటుతున్నారు. చింతలపాలెం గ్రామానికి చెందిన గంధం శ్రీను, శ్రీవాణి దంపతుల కుమారుడైన లక్ష్మీనాథ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని స్కైరూట్ ఏరోస్పేస్‌లో ఎలక్ట్రికల్ హార్నెస్ డిజైన్ అండ్ ఇంటిగ్రేషన్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. రాకెట్‌లోని విద్యుత్ వ్యవస్థల రూపకల్పన, వైరింగ్ నెట్‌వర్క్ అభివృద్ధి, వివిధ ఉపవ్యవస్థల సమన్వయం, ఇంటిగ్రేషన్ ప్రక్రియలు, ప్రయోగానికి ముందు నిర్వహించే సాంకేతిక పరీక్షలు వంటి అత్యంత కీలక విభాగాల్లో తన ప్రతిభను కనబరుస్తున్నారు. భారత అంతరిక్ష రంగంలో ప్రైవేట్ సంస్థల పాత్ర వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో స్కైరూట్ ఏరోస్పేస్ అభివృద్ధి చేస్తున్న విక్రమ్-1 రాకెట్ అత్యంత ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుల్లో ఒకటిగా నిలిచింది. అలాంటి ప్రాజెక్టులో చింతలపాలెం యువకుడు కీలక బాధ్యతలు నిర్వహించడం సూర్యాపేట జిల్లాకు గర్వకారణంగా మారింది. సాధారణ కుటుంబంలో జన్మించిన లక్ష్మీనాథ్ తన ప్రతిభ, కృషి, పట్టుదలతో అంతరిక్ష రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందడం యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. చిన్న గ్రామం నుంచి ప్రపంచ స్థాయి సాంకేతిక రంగంలో అడుగుపెట్టి దేశ అంతరిక్ష ప్రగతిలో భాగస్వామి కావడం ఆయన సాధించిన విజయానికి నిదర్శనంగా నిలిచింది. లక్ష్మీనాథ్ సాధించిన ఈ ఘనతపై చింతలపాలెం మండల ప్రజలు, విద్యావేత్తలు, యువత, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి, సూర్యాపేట జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారు.

# ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి కౌన్సిలర్ ఘన సన్మానం



**హాలియా,జూలై19(ప్రజా జ్యోతి):** కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడే సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని కౌన్సిలర్ మహమ్మద్ గౌహర్ జబీన్ మజహర్ స్పష్టం చేశారు. ఇటీవల విడుదలైన నీట్ ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి,ప్రతిష్టాత్మక మెడిసిన్ (ఎంబీబీఎస్) సీట్ సాధించిన హాలియా పట్టణ మైనార్టీ విద్యార్థిని మహమ్మద్ హుర్నాజ్ ను కౌన్సిలర్ ఆదివారం తన స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గౌహర్ జబీన్ విద్యార్థినికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సమాజంలో వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని,నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచిన ఈ విద్యార్థిని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, తల్లిదండ్రులకు,తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. కష్టపడి చదివి మెడిసిన్ సీటు సాధించడం పట్ల విద్యార్థిని కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రియాజ్ అన్వర్ పాషా,ఫైజాన్,విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి... ప్రాణదాతలు కండి


**- తల సేమియా బాధిత చిన్నారుల సహాయార్థం రక్తదాన శిబిరం**

**- రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి**





**హాలియా,జూలై19(ప్రజా జ్యోతి):** తల సేమియా బాధితులకు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి స్పష్టం చేశారు.ఆదివారం హాలియా పట్టణంలో భగత్ సింగ్ జయంతి సందర్భంగా గరుడ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు రక్తం అవసరం ఉంది ఎంతోమంది ఇబ్బందులకు గురవుతున్నారని తల సేమియా గర్భిణీలు ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తం కోసం పాట్లు పడుతున్నారన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చు అని తెలిపారు. ప్రతి రక్తపు బొట్టు విలువైందని ఏదైనా పునరుత్పత్తి చేసుకోవచ్చు కానీ రక్తాన్ని మాత్రం ఎవరో ఒకరు దానం చేయడం వల్లే పొందవచ్చు అన్నారు.రక్తదానంపై అపోహలు వీడాలన్నారు.రక్తదానం చేయడానికి అధిక సంఖ్యలో యువకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. సమాజంలో అన్ని దానాల కంటే రక్తదానం గొప్ప అని కొనియాడారు.తోటి మనుషుల ప్రాణాలను కాపాడే రక్త దాతలు నిజమైన మానవతావాదులని ప్రశంసించారు.ఈ సందర్భంగా కొన్నాయిగూడెం గ్రామానికి చెందిన గోగుల శివ నాగరాజు తల సేమియా వ్యాధితో




బాధపడుతున్న విషయం తెలుసుకోని వారి కుటుంబ సభ్యులకు రూ.10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.గరుడ ఫౌండేషన్ భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షిస్తూ తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా కల్పించారు.కార్యక్రమంలో హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ యాదవ్, కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు, నకిరేకంటి సైదులు,మజాహర్ మొహినుద్దీన్,చిట్టిప్రోలు కరుణాసాగర్,డిసిసి కార్యదర్శి పొదిల కృష్ణ,కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రషీద్,వర్కాల శేఖర్ రెడ్డి,కోటా నాగిరెడ్డి,ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# వైభవంగా గంగమ్మ జాతర



**చింతలపాలెం, జూలై 19 (ప్రజా జ్యోతి):** చింతలపాలెం మండల కేంద్రంలో గంగమ్మ తల్లి బోనాల పండుగ ఆదివారం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో అలంకరించిన బోనాలను తలపై మోసుకుంటూ డీజే వాయిద్యాల నడుమ భారీ ఊరేగింపుగా గంగమ్మ ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించారు. భక్తులు తమ మొక్కుబడులను తీర్చుకుంటూ అమ్మవారికి పొంగళ్ళు, పొట్టేళ్లను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో ఆలయం భక్తులతో కిక్కిరిసిపోగా, చిన్నారులు, యువకులు, మహిళలు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు. గ్రామ ప్రజల సుఖశాంతులు, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గంగమ్మ జాతర సందర్భంగా శివగంగా లిఫ్ట్ చైర్మన్ గుడిసె వెంకటరెడ్డి గంగమ్మ తల్లి దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారంగా ఆలయ పెయింటింగ్ పనుల కోసం రూ.50 వేల విరాళాన్ని ప్రకటించి అందజేశారు. ఆయన సేవాభావాన్ని గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ దేవాలయ చైర్మన్ పెద్దగొల్ల జనిగ వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు తోడేటి మహత్యం, మునగ పెద్ద రామయ్య, జంగాల పుల్లయ్య, అమెరబోయిన శ్రీను, చింతలచెరువు కొండలు, మునగ వీరబాబు, బండారు లింగయ్య, పొదిల కొండలు, గోవిందరాజు, నర్సయ్య, వెంకటేశ్వర్లు, కాసయ్య తదితరులు పాల్గొని పండుగ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి బలం బలగం

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడలు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి**





**వేములపల్లి జూలై 19 (సాక్ష్యం) :-** కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి బలం బలగం అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి అన్నారు. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హాస్పటల్ చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఈట పద్మ -శ్రీను, ఈట కవిత- దేవేందర్ లను ఆదివారం కలిసి పరామర్శించి న నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి ఎన్ ఎస్ బి ఆర్ ఫౌండేషన్ మొల్కపట్నం అధ్వర్యంలో ఈట పద్మ -శ్రీను లకు పది వేలు, ఈట కవిత -దేవేందర్ లకు 5000 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ కష్టం లో ఉన్న కార్యకర్తలను ఆదుకోవడం పార్టీ బాధ్యత అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్ ఎస్ బి ఆర్ ఫౌండేషన్ అధ్వర్యంలో గ్రామంలో కుల మత రాజకీయాలకు అతీతంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అవసమైన ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కానుగు రాములు, బారి లింగయ్య, రెమడాల ప్రవీణ్, పందుల రమణయ్య, బాలయ్య,జేరిపోతుల యాదగిరి, ఈట శ్రీను, తిరుమల్ జేరిపోతుల రాజు నాగరాజు, యాకూబ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం

**- చౌటుప్పల్‌లో 21న అవగాహన సదస్సు**

**- విద్యార్థులు,యువత స్వచ్ఛందంగా పాల్గొనాలి**

**- సీఐ మన్మధ కుమార్**



**చౌటుప్పల్,జూలై19(ప్రజా జ్యోతి):**యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటమే ధ్యేయంగా యాదాద్రి-భువనగిరి జిల్లా పోలీస్ శాఖ సమగ్ర కార్యాచరణను సిద్ధం చేసింది.. సుశీలమ్మ ఫౌండేషన్ సహకారంతో100 టీవీ ఆధ్వర్యంలో ఈ నెల 21న చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లక్కారం లోని వి వి ఆర్ ఫంక్షన్ హాల్‌లో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.మాదకద్రవ్యాల వినియోగం వల్ల సమాజంలో ఎదురవుతున్న శారీరక, మానసిక, ఆర్థిక నష్టాలపై ఈ సదస్సులో నిపుణులు సమగ్రంగా అవగాహన కల్పిస్తారని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు, యువతను వ్యసనాలకు దూరంగా ఉంచి, చైతన్యవంతమైన బాధ్యతాయుత సమాజ నిర్మాణంలో భాగస్వాములను చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు.ఈ అవగాహన సదస్సుకు చౌటుప్పల్ పట్టణంతో పాటు పరిసర గ్రామాల విద్యార్థులు, యువత, విద్యాసంస్థల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని సీఐ మన్మధ కుమార్ పిలుపునిచ్చారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భాగస్వాములు కావాలని కోరారు.

# పోలీసు ఉద్యోగ సాధనలో విజయం సాధించాలి ...

**ఎ.స్.ఐ బి.రవికుమార్**

**దంతాలపల్లి, జూలై 19( ప్రజా జ్యోతి)**

పోలీస్ ఉద్యోగాలకోసం ఉచిత కోచింగ్. మహబూబాద్ జిల్లా. ఎస్పి. డాక్టర్ శబరిష్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించబడుతున్నాయని. ఎ.స్.ఐ బి.రవికుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సైరవికుమార్ మాట్లాడుతూ. యువత. చెడు వ్యసనాలు అలవాటు పడకుండా. మంచి భవిష్యత్తు. మార్గాన్ని ఎంచుకొని. యువత. రాబోయే సబ్ ఇన్స్పెక్టర్. మరియు పోలీస్ కానిస్టేబుల్. నియామక పరీక్షలకు. యువత సిద్ధం కావాలని పిలుపునిస్తూ. జిల్లా ఎస్పీ.డాక్టర్ శబరిష్. ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించబడుతున్నాయని. పరీక్ష వేదికగా. సమయం పేరు అభ్యర్థులు పేర్లను నమోదు చేసుకోవాలని. నమోదు ప్రక్రియ కావాల్సిన. పత్రాలు ఆధార్ కార్డు, విద్యాహర్వత మెమోల. సర్టిఫికెట్స్. ఆసక్తి గల అభ్యర్థులు దంతాలపల్లి పోలీస్ స్టేషన్ లో లేదా. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిరాక్స్ పంతులతో తమ పేర్లను విద్యార్థులు నమోదు చేసుకోవాలని. దరఖాస్తుల నమోదు గడువు18/7/2026 నుండి28/7/2026 వరకు చేసుకోవాలని స్క్రీనింగ్ టెస్ట్ తేదీ/30/7/2026 ఉంటుందని తెలియజేస్తూ. యువత ఉచిత అవకాశాన్ని సద్వినియోగం. చేసుకుని పోలీస్ ఉద్యోగ సాధనలో విజయం సాధించాలని దంతాలపల్లి ఎస్సై బి .రవికుమార్ ఈ సందర్భంగా.తెలియజేశారు

# జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్**

**బయ్యారం జూలై 19 ప్రజా జ్యోతి**

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కేంద్రంలో వెజేళ్ళ సైదులు రావు భవనంలో నిడికొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆదివారం జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను విడనాడాలని, జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని నీరు కార్చేందుకు కొత్తగా తెచ్చిన విబి జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలని పాతవిధానమే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్రం తీసుకొచ్చే విద్యుత్ చట్టం రైతాంగం నడ్డివిర్చే విధంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆగస్టు 10న జరిగే కార్యక్రమంలో కార్మికులు, శ్రామికులు, రైతులు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కుంట ఉపేందర్, జిల్లా కమిటీ సభ్యులు మండా రాజన్న, పాల్గొన్నారు.

# జాతీయ జీవిత సాఫల్య పురస్కారం అందుకున్న కొర్ర చందర్ నాయక్




**మల్లేపల్లి, జూలై 19, (ప్రజాజ్యోతి):** మల్లేపల్లి మండలం చింతకుంట్ల కొర్రని తాండకు చెందిన కొర్ర చందర్ నాయక్ కు శారీరక విద్య, ప్రకృతి పర్యావరణ పరిరక్షణ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ఫిజికల్ ట్రైనర్ జాతీయ స్థాయి జీవిత సాఫల్య పురస్కారంకు ఎంపికయ్యారు.హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జాతీయ విద్యావేత్తల విశిష్ట పురస్కారాలు--2026 కార్యక్రమంలో ఈ అవార్డును ఆయనకు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ సినీ నటుడు డా. పృథ్వీరాజ్ చేతుల మీదుగా కొర్ర చందర్ నాయక్ పురస్కారాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డా. కమలాకర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో శారీరక దృఢత్వం పెంపొందించడంతో పాటు ప్రకృతి, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడంలో కొర్ర చందర్ నాయక్ అందించిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఆ సేవలను గుర్తిస్తూ జాతీయ స్థాయి జీవిత సాఫల్య పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కొర్ర చందర్ నాయక్‌కు పలువురు విద్యావేత్తలు,ప్రజాప్రతినిధులు,శ్రేయోభిలాషులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# స్త్రీ శక్తి భవన నిర్మాణానికి శంకుస్థాపన



**చింతలపాలెం, జూలై 19 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో 'స్త్రీ శక్తి సమ భావన సంఘం భవన నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థలదాతలు కొండా రామిరెడ్డి, సుందరమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారులు కొండా శివరామకృష్ణరెడ్డి, కొండా కృష్ణారెడ్డి, కొండా శ్రీధర్‌రెడ్డి, కొండా సుదర్శన్‌రెడ్డి, కొండా నరోత్తమరెడ్డి భూమిపూజ నిర్వహించి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ భవన నిర్మాణానికి ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల ద్వారా వీవో-1 కింద రూ.10 లక్షలు మంజూరుకాగా, దాతల సహకారంతో ఐదు సెంట్ల స్థలాన్ని సమకూర్చినట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు ఈ భవనం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దొండపాడు సర్పంచ్ చెన్నకేశ వెంకయ్య, ఉపసర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండా వీరారెడ్డి, గోపిరెడ్డి పుల్లారెడ్డి, నరాల వెంకటరెడ్డి, నరాల సత్యనారాయణరెడ్డి, పీఎస్‌సీఎస్ చైర్మన్ కొలగోట్ల కోటిరెడ్డి, లిఫ్ట్ చైర్మన్ మల్లెల వెంకటరెడ్డి, వార్డు సభ్యులు, సమ భావన సంఘ వీవోలు వాడకొప్పుల లక్ష్మి, మార్తల రూప, సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# శ్రీరామగిరి గ్రామాభివృద్ధికి సహకరిస్తాం..

**జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోత్ హుస్సేన్ నాయక్**



**నెల్లికుదురు, జులై 19,(ప్రజా జ్యోతి):** పార్టీలకు అతిథిగా అభివృద్ధిలో భాగంగా శ్రీరామగిరి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపి స్తానని జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ జాటోతు హుస్సేన్ నాయక్ హామీ ఇచ్చారు. ఆదివారం మండలంలోని పర్యాటన లో భాగంగా నైనాల. శ్రీరామగిరి, వెంకటాపురం గ్రామాలలో పర్యాటించి, ప్రజా అవసరాలు సమస్య లపై స్పందించి,శ్రీరామగిరి గ్రామ సర్పంచ్ మాదరి ప్రశాంత్,ఉప సర్పంచ్ రామగిరి సుమన్, గ్రామఅ భివృద్ధిపై విన్నవించగా వెంటనే స్పందించి గ్రామంలో తాగునీటి అవసరాల కోసం మినరల్ వాటర్ ప్లాంట్, రామలిం గేశ్వరా స్వామి గుడి పునా నిర్మాణనానికి, రోడ్ల అభివృద్ధికి, పాఠశాల ప్రహరీ గోడ నిర్మానికి త్వరలో నిధులు మంజూ రికి హామీ ఇచ్చా రు.తోలుత గ్రామానికి చెందిన కారం అబ్బమ్మ అనారోగ్యంతో మర ణించగా "అబ్బ మ్మ"పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి పరామ ర్శించారు.

ఈ కార్యక్ర మంలో బి జే పి మండల అధ్యక్షులు చందు రాజ్ కుమార్, మండల కార్యదర్శి రాస యాకి రెడ్డి. రాష్ట్ర యువమోర్చ నాయకులు మదన్ లాల్, గ్రామ శాఖ అధ్యక్షులు రొయ్యల చంటి, నాయకులు రవితేజ, వెంకటాపరం అధ్యక్షులు నల్లెడ యాకిరెడ్డి, నల్లమా స శ్రీనివాస్, రవితేజ, పోరండ్ల సంపత్, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.